| భారత జాతీయ కాంగ్రెస్<br>(INC) | భారతీయ జనతా పార్టీ<br>(BJP) | కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా- (CPI) | కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా – మార్క్సిస్టు-[CPI(M)] | భారత కమ్యూనిస్టు పార్టీ - మార్క్సిస్టు, లెనినిస్టు CPI(M.L) |
| --- | --- | --- | --- | --- |
| -ఇది మనదేశంలో మొట్టమొదటి, అతి పురాతన రాజకీయ పార్టీ<br>-1885 డిసెంబర్ 28న A.O హ్యూమ్ స్థాపించారు.<br>-ఈ పార్టీ మొట్టమొదటి అధ్యక్షుడు - ఉమేష్‌చంద్ర బెనర్జీ<br>-ఎన్నికల గుర్తు - హస్తం<br>-పార్టీ గుర్తు/జెండా - మూడు రంగుల జెండా మధ్యలో హస్తం ఉంటుంది.<br>-కాంగ్రెస్ పార్టీ మొదటిసారిగా 1969లో కాంగ్రెస్ (R), కాంగ్రెస్ (O)గా చీలిపోయింది. కాంగ్రెస్ (R)కు ఇందిరాగాంధీ నేతృత్వం వహించారు. కాంగ్రెస్ (O)కు నిజలింగప్ప, మొరార్జీ దేశాయ్‌లు నాయకత్వం వహించారు.<br>-1978లో వచ్చిన రెండో చీలికలో కాంగ్రెస్ (I)కు ఇందిరాగాంధీ నేతృత్వం వహించారు. రెడ్డి కాంగ్రెస్‌కు కాసు బ్రహ్మానందరెడ్డి నేతృత్వం వహించారు. 1980లో బ్రహ్మనందరెడ్డి రెడ్డి కాంగ్రెస్‌ను కాంగ్రెస్ (I)లో విలీనం చేశారు.<br>-కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధ్యక్షులు - సోనియాగాంధీ<br>నోట్: అత్యధిక కాలం (15 ఏండ్లు) కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షత వహించిన నేతగా సోనియాగాంధీ రికార్డు సృష్టించారు. | -1951లో స్థాపించబడిన జనసంఘ్ పార్టీ కొత్త రూపమే భారతీయ జనతా పార్టీ.<br>-జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు - శ్యాంప్రసాద్ ముఖర్జీ.<br>-భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఏర్పడింది.<br>-ఎన్నికల చిహ్నం - కమలం<br>-పార్టీ జెండా/గుర్తు - కాషాయం, ఆకుపచ్చ రంగులతో కూడిన జెండా మధ్యలో కమలం.<br>-బీజేపీ ఒకే దేశం, ఒకే జాతి, ఒకే జాతీయ భావన అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది.<br>-బీజేపీ జాతీయ నాయకులు - ఏబీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ.<br>-బీజేపీ 13వ లోక్‌సభలో NDAలో ప్రధాన భాగస్వామిగా ఉండి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.<br>-దేశంలో సమాఖ్య వ్యవస్థను రద్దుచేసి ఏక కేంద్ర వ్యవస్థగా మార్చాలని, విదేశాంగ విధానం విషయంలో జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వాలని, 370 అధికరణ రద్దును జనసంఘ్ తన లక్ష్యాలుగా ప్రకటించుకుంది.<br>-ఇందిరాగాంధీ 1975లో అత్యవసర పరిస్థితి ప్రకటిండంతో కాంగ్రేసేతర పార్టీలన్నీ 1977లో జనతా పార్టీగా ఏర్పడ్డాయి. ఇందులో జనసంఘ్ విలీనమైంది. 1977 ఎన్నికలలో జనతాపార్టీ గెలిచి మొరార్జీ దేశాయ్ ప్రధానిగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వంలో వాజ్‌పేయి, అద్వానీలు మంత్రులుగా పనిచేశారు. 1979లో జనతాపార్టీ విచ్ఛిన్నమవడంతో జసంఘ్ నాయకులు బయటకు వచ్చి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు.<br>-2014లో 16వ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 282 స్థానాలు గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. | -స్థాపన - 1925<br>- ఎన్నికల చిహ్నం - కంకి కొడవలి<br>-రష్యా విప్లవం (1917) స్ఫూర్తిగా భారతదేశంలో M.N. రాయ్, S.A డాంగే, ముజఫర్ అహ్మద్‌లతో కలిసి 1925 డిసెంబర్ 26న తాష్కెంట్‌లో స్థాపించారు.<br>-సామ్యవాద సమ సమాజ స్థాపన<br>-కార్మికుల జీవితాల్లో ఆర్థిక, సాంఘిక మార్పులు తీసుకొచ్చి ఉత్పత్తి సాధనాలను, యాజమాన్యాలను, పంపిణీలను జాతీయం చేయడం.<br>- సామ్యవాద ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టడం.<br>-భూమిశిస్తు రద్దు, భూ సంస్కరణల అమలు<br>-1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో 70 స్థానాల్లో పోటీ చేసి 20 స్థానాలు గెలుపొందింది.<br>-1957లో కేరళలో నంబూద్రిపాద్ అధ్యక్షతన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పర్చింది.<br>-1962లో చైనా భారత్‌పై దురాక్రమణానంతరం సైద్ధాంతిక విభేదాలు వచ్చి 1964లో చీలిపోయింది. చీలిపోయిన వర్గం CPM పార్టీగా అవతరించింది. | -స్థాపన - 1964<br>-పార్టీ ఎన్నికల చిహ్నం - సుత్తి కొడవలి, నక్షత్రం.<br>-1964 జులైలో భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఏర్పడ్డాక CPI(M) ఒక స్వతంత్ర పార్టీగా అవతరించింది.<br>-భారత రాష్ట్రపతికి గల అత్యవసర అధికారాలను తొలగించడం.<br>-బహుళజాతి వ్యాపార సంస్థలను జాతీయ చేయాలని, గుత్త వాణిజ్య, వ్యాపార సంస్థలను స్వాధీనం చేసుకోవాలని,.<br>-ప్రజల సార్వభౌమ అధికారాన్ని ప్రతిబింబించే కొత్త రాజ్యాంగ రూపకల్పన జరగాలని ఈ పార్టీ డిమాండ్ చేసింది.<br>-జాతీయ అత్యవసర పరిస్థితిని 42వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని పౌరహక్కుల వ్యతిరేక నియంతృత్వ విధానాలను CPM వ్యతిరేకిస్తుంది. | -స్థాపన - 1969.<br>-పార్టీ చిహ్నం - సుత్తి కొడవలి.<br>-CPI (M)లోని ఒక వర్గం మావో భావజాలంతో CPI (M.L) పార్టీగా 1969లో పేరు కుంపటి పెట్టింది.<br>-విధానాలు - సిద్ధాంతాలు<br>-ఈ పార్టీ ఉదార ప్రజాస్వామ్య వ్యవస్థను వ్యతిరేకిస్తుంది.<br>-బూర్జువా ప్రజాస్వామ్య ఎన్నికలను వ్యతిరేకిస్తుంది.<br>-గెరిల్లా, వర్గ నిర్మూలనా పద్ధతుల వంటి విప్లవాత్మక విధానాల ద్వారా తమ లక్ష్యాలను సాధించుకోవానుకుంటుంది.<br>-హింసాత్మక పద్ధతుల ద్వారానే అధికార మార్పిడి సాధ్యమని నమ్ముతుంది.<br>-నాయకుల మధ్య విభేదాలతో పార్టీలో ముఠాలు, వర్గాలు చాలా ఏర్పడ్డాయి. వాటిలో పీపుల్స్‌వార్ వర్గం, నక్సలైట్ వర్గం, చారుమజుందార్ వంటి దాదాపు 7 వర్గాలు ఏర్పడి వారి లక్ష్య సాధన కోసం హింసాత్మక పద్ధతులను అవలంబించడంతో వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాయి. |

**N.SRINIVASARAO ZPHS BRAHMANAKODUR**

| భారత జాతీయ కాంగ్రెస్ (INC) | భారతీయ జనతా పార్టీ (BJP) | కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా- (CPI) | కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా – మార్క్సిస్టు-[CPI(M)] | భారత కమ్యూనిస్టు పార్టీ - మార్క్సిస్టు, లెనినిస్టు CPI(M.L) |
|---|---|---|---|---|
| -ఇది మనదేశంలో మొట్టమొదటి, అతి పురాతన రాజకీయ పార్టీ<br>-1885 డిసెంబర్ 28న A.O హ్యూమ్ స్థాపించారు.<br>-ఈ పార్టీ మొట్టమొదటి అధ్యక్షుడు - ఉమేష్‌చంద్ర బెనర్జీ<br>-ఎన్నికల గుర్తు - హస్తం<br>-పార్టీ గుర్తు/జెండా - మూడు రంగుల జెండా మధ్యలో హస్తం ఉంటుంది.<br>-కాంగ్రెస్ పార్టీ మొదటిసారిగా 1969లో కాంగ్రెస్ (R), కాంగ్రెస్ (O)గా చీలిపోయింది. కాంగ్రెస్ (R)కు ఇందిరాగాంధీ నేతృత్వం వహించారు. కాంగ్రెస్ (O)కు నిజలింగప్ప, మొరార్జీ దేశాయ్‌లు నాయకత్వం వహించారు.<br>-1978లో వచ్చిన రెండో చీలికలో కాంగ్రెస్ (I)కు ఇందిరాగాంధీ నేతృత్వం వహించారు. రెడ్డి కాంగ్రెస్‌కు కాసు బ్రహ్మానందరెడ్డి నేతృత్వం వహించారు. 1980లో బ్రహ్మానందరెడ్డి రెడ్డి కాంగ్రెస్‌ను కాంగ్రెస్ (I)లో విలీనం చేశారు.<br>-కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధ్యక్షులు - సోనియాగాంధీ<br>నోట్: అత్యధిక కాలం (15 ఏండ్లు) కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షత వహించిన నేతగా సోనియాగాంధీ రికార్డు సృష్టించారు. | -1951లో స్థాపించబడిన జనసంఘ్ పార్టీ కొత్త రూపమే భారతీయ జనతా పార్టీ.<br>-జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు - శ్యాంప్రసాద్ ముఖర్జీ.<br>-భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఏర్పడింది.<br>-ఎన్నికల చిహ్నం - కమలం<br>-పార్టీ జెండా/గుర్తు - కాషాయం, ఆకుపచ్చ రంగులతో కూడిన జెండా మధ్యలో కమలం.<br>-బీజేపీ ఒకే దేశం, ఒకే జాతి, ఒకే జాతీయ భావన అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది.<br>-బీజేపీ జాతీయ నాయకులు - ఏబీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ.<br>-బీజేపీ 13వ లోక్‌సభలో NDAలో ప్రధాన భాగస్వామిగా ఉండి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.<br>-దేశంలో సమాఖ్య వ్యవస్థను రద్దుచేసి ఏక కేంద్ర వ్యవస్థగా మార్చాలని, విదేశాంగ విధానం విషయంలో జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వాలని, 370 అధికరణ రద్దును జనసంఘ్ తన లక్ష్యాలుగా ప్రకటించుకుంది.<br>-ఇందిరాగాంధీ 1975లో అత్యవసర పరిస్థితి ప్రకటిండంతో కాంగ్రేసేతర పార్టీలన్నీ 1977లో జనతా పార్టీగా ఏర్పడ్డాయి. ఇందులో జనసంఘ్ విలీనమైంది. 1977 ఎన్నికలలో జనతాపార్టీ గెలిచి మొరార్జీ దేశాయ్ ప్రధానిగా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వంలో వాజ్‌పేయి, అద్వానీలు మంత్రులుగా పనిచేశారు. 1979లో జనతాపార్టీ విచ్ఛిన్నమవడంతో జసంఘ్ నాయకులు బయటకు వచ్చి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు.<br>-2014లో 16వ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 282 స్థానాలు గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. | -స్థాపన - 1925<br>- ఎన్నికల చిహ్నం - కంకి కొడవలి<br>-రష్యా విప్లవం (1917) స్ఫూర్తిగా భారతదేశంలో M.N. రాయ్, S.A డాంగే, ముజఫర్ అహ్మద్‌లతో కలిసి 1925 డిసెంబర్ 26న తాష్కెంట్‌లో స్థాపించారు.<br>-సామ్యవాద సమ సమాజ స్థాపన<br>-కార్మికుల జీవితాల్లో ఆర్థిక, సాంఘిక మార్పులు తీసుకొచ్చి ఉత్పత్తి సాధనాలను, యాజమాన్యాలను, పంపిణీలను జాతీయం చేయడం.<br>- సామ్యవాద ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టడం.<br>-భూమిశిస్తు రద్దు, భూ సంస్కరణల అమలు<br>-1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో 70 స్థానాల్లో పోటీ చేసి 20 స్థానాలు గెలుపొందింది.<br>-1957లో కేరళలో నంబూద్రిపాద్ అధ్యక్షతన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పర్చింది.<br>-1962లో చైనా భారత్‌పై దురాక్రమణానంతరం సైద్ధాంతిక విభేదాలు వచ్చి 1964లో చీలిపోయింది. చీలిపోయిన వర్గం CPM పార్టీగా అవతరించింది. | -స్థాపన - 1964<br>-పార్టీ ఎన్నికల చిహ్నం - సుత్తి కొడవలి, నక్షత్రం.<br>-1964 జులైలో భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక ఏర్పడ్డాక CPI(M) ఒక స్వతంత్ర పార్టీగా అవతరించింది.<br>-భారత రాష్ట్రపతికి గల అత్యవసర అధికారాలను తొలగించడం.<br>-బహుళజాతి వ్యాపార సంస్థలను జాతీయ చేయాలని, గుత్త వాణిజ్య, వ్యాపార సంస్థలను స్వాధీనం చేసుకోవాలని,.<br>-ప్రజల సార్వభౌమ అధికారాన్ని ప్రతిబింబించే కొత్త రాజ్యాంగ రూపకల్పన జరగాలని ఈ పార్టీ డిమాండ్ చేసింది.<br>-జాతీయ అత్యవసర పరిస్థితిని 42వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని పౌరహక్కుల వ్యతిరేక నియంతృత్వ విధానాలను CPM వ్యతిరేకిస్తుంది. | -స్థాపన - 1969.<br>-పార్టీ చిహ్నం - సుత్తి కొడవలి.<br>-CPI (M)లోని ఒక వర్గం మావో భావజాలంతో CPI (M.L) పార్టీగా 1969లో పేరు కుంపటి పెట్టింది.<br>-విధానాలు - సిద్ధాంతాలు<br>-ఈ పార్టీ ఉదార ప్రజాస్వామ్య వ్యవస్థను వ్యతిరేకిస్తుంది.<br>-బూర్జువా ప్రజాస్వామ్య ఎన్నికలను వ్యతిరేకిస్తుంది.<br>-గెరిల్లా, వర్గ నిర్మూలనా పద్ధతుల వంటి విప్లవాత్మక విధానాల ద్వారా తమ లక్ష్యాలను సాధించుకోవానుకుంటుంది.<br>-హింసాత్మక పద్ధతుల ద్వారానే అధికార మార్పిడి సాధ్యమని నమ్ముతుంది.<br>-నాయకుల మధ్య విభేదాలతో పార్టీలో ముఠాలు, వర్గాలు చాలా ఏర్పడ్డాయి. వాటిలో పీపుల్స్‌వార్ వర్గం, నక్సలైట్ వర్గం, చారుమజుందార్ వంటి దాదాపు 7 వర్గాలు ఏర్పడి వారి లక్ష్య సాధన కోసం హింసాత్మక పద్ధతులను అవలంబించడంతో వాటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాయి. |

**N.SRINIVASARAO ZPHS BRAHMANAKODUR**

| ***జనతా పార్టీ*** | ***బహుజన సమాజ్‌వాది పార్టీ (BSP)*** | ***నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (NCP)*** | ***ఆలిండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీ (AIMIM)*** | ***ద్రవిడ మున్నేట్ర కజగం (DMK)*** |
|---|---|---|---|---|
| -స్థాపన - 1977<br>-చిహ్నం - నాగలి పట్టిన రైతు<br>-ఇందిరాగాంధీ జాతీయ అత్యవసర పరిస్థితి విధించడంతో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా 1977 మార్చి 23న జనతా పార్టీ ఏర్పడింది.<br>-ఈ పార్టీలో వ్యవస్థాపక కాంగ్రెస్, కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ (జగ్జీవన్‌రామ్), జనసంఘ్, సోషలిస్టు పార్టీ, BKD పార్టీ వంటి 5 పార్టీలు చేరాయి. మొరార్జీ దేశాయ్‌ను అధ్యక్షుడిగా, చరణ్‌సింగ్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.<br>-1977లో జరిగిన 6వ లోక్‌సభ ఎన్నికల్లో జనతా పార్టీ ఆధ్వర్యంలో మొరార్జీదేశాయ్ ప్రధానిగా కేంద్రంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది.<br>-2013 వరకు డా. సుబ్రమణ్యస్వామి (తమిళనాడు) ఒక్కరే జనతాపార్టీకి ప్రాతినిధ్యం వహించారు. అయితే 2013 సెప్టెంబర్ 17న మోడీ ఎన్నికల ప్రచారసభ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన సభలో జనతాపార్టీని BJPలో విలీనం చేశారు. | -పార్టీ చిహ్నం - ఏనుగు<br>-1978లో కాన్షీరాం ఉద్యోగ వర్గాల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో అఖిల భారత బలహీన వర్గాల, అల్ప సంఖ్యాక ఉద్యోగుల సమాఖ్య (BAMCEF)ను ఏర్పాటు చేశారు.<br>-1981లో కాన్షీరాం DS4 (దళిత్, శోషిత్, సంఘర్ష్, సమాజ్, సమితి) అనే మరొక సంస్థను స్థాపించారు.<br>-పై రెండు సంస్థలను విలీనం చేసి 1984 ఏప్రిల్ 14న బహుజన్ సమాజ్‌వాది పార్టీని కాన్షీరాం స్థాపించారు.<br><br>***సిద్ధాంతాలు***<br>1) ఉన్నత కులాల ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తుంది.<br>2) దళితులు, వెనుకబడిన తరగతులను అభివృద్ధిలోకి తీసుకురావడం.<br>3) దళితులకు విద్యా, ఉద్యోగ, చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కల్పన. | -పార్టీ చిహ్నం - గడియారం<br>-1999 మే 25న మహారాష్ట్రలో శరద్ పవార్ స్థాపించారు.<br>-మహారాష్ట్రలో ఈ పార్టీ ఇప్పటివరకు అధికారంలోకి రాలేదు.<br><br>ముఖ్యాంశాలు<br>-ఆర్థిక ప్రగతిని పోటీ ద్వారా, స్వయం సమృద్ధి ద్వారా, వ్యక్తుల చొరవ ద్వారా సాధించడం.<br>-దేశ ఐక్యతను, సమగ్రతను నిలుపుకుంటూ సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేస్తూ అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామస్థాయికి అధికారాన్ని తీసుకుపోవడం.<br>2 ఇండియన్ రిపబ్లిక్‌లో జాతీయ స్థాయి శక్తులను కూడగట్టి సమసమాజ స్థాపన చేయడం. | -1927లో ముస్లింల విద్యా, ఆర్థిక అభివృద్ధి కోసం హైదరాబాద్‌లోని లోహిత్ మండీలో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో MIM ఒక రాజకీయేతర సంస్థగా ఏర్పాటయ్యింది.<br>-దీని స్థాపనలో కీలకపాత్ర పోషించింది - అబుల్ బ్యాన్ ఖ్వాజా బహావుద్దీన్, నవాబ్ సదర్ యార్ జంగ్ (మొదటి అధ్యక్షుడు)లు.<br>-1938లో అబ్దుల్ ఖాదిర్ సిద్ధిఖీ నేతృత్వంలో MIM ఒక రాజకీయ సంస్థగా మారింది.<br>-1946లో ఖాసిం రజ్వి MIMకు అధ్యక్షుడయ్యాడు.<br>-1948 వరకు ఈ పార్టీ ఆ నాటి రాజకీయ కార్యకలాపాలకు కేంద్రబిందువయ్యింది.<br>-1957లో ఖాసిం రజ్వి పుణె జైలు నుంచి విడుదలై వెళ్తూ MIMను అబ్దుల్ వాహిద్ ఓవైసీకి అప్పగించాడు.<br>-అబ్దుల్ వాహిద్ ఓవైసీ భారత రాజ్యాంగానికి అనుగుణంగా MIM పార్టీ సిద్ధాంతాలను మార్చి దానికి ఆలిండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అని పేరు పెట్టారు.<br>-ప్రస్తుతం AIMIM అధ్యక్షుడు అసద్-ఉద్దీన్-ఓవైసీ.<br>-దీని అధికార పత్రిక - ఎతెమాద్<br>-పార్టీ ప్రధాన కార్యాలయం - దార్-ఉస్-సలాం. | -స్థాపన - 1949.<br>-పార్టీ చిహ్నం - ఉదయిస్తున్న సూర్యుడు<br>-అన్ని ప్రాంతీయ పార్టీల్లో DMK ప్రాచీనమైంది.<br>-పెరియార్ రామస్వామి నాయకర్ దళిత, బలహీనవర్గాల ఆత్మగౌరవం కోసం (బ్రాహ్మణ, హిందూ సంస్కృతికి వ్యతిరేకంగా) 1925లో ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభించారు.<br>-ఈ ఉద్యమ స్ఫూర్తితో 1944లో ద్రవిడ కజగం అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అయితే ఈ పార్టీలో చీలిక వచ్చి 1949 సెప్టెంబర్ 17న అన్నాదురై నాయకత్వంలో ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీని స్థాపించారు.<br>-1967 నుంచి 1974 వరకు తమిళనాడు డీఎంకే అధికారంలో ఉంది.<br>-1974లో సీఎం అన్నాదురై మరణించడంతో M.G.రామచంద్రన్ నాయకత్వంలో AIDMK ఏర్పడింది. కరుణానిధి నాయకత్వంలో 1977 వరకు DMK అధికారంలో కొనసాగింది. |

**N.SRINIVASARAO ZPHS BRAHMANAKODUR**